VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 11 బుధవారం 2024


వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 139

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# జీవో 46

## ప్రభుత్వ వైఖరి ఏంటి?




- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా

2లో

# పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన



- ఉభయసభలు నేటికి వాయిదా
- విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం
- రాజ్యసభలో చైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం

2లో



2లో


## మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి

- జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత
- మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది
- గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లినమనోజ్
- మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు
- ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతుల ఫిర్యాదు

మోహన్‌బాబు ఇంటి వద్ద హైడ్రామా నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబ వ్యవహారం మంగళవారం హైడ్రామాకు, ఉద్రిక్తతకు దారితీసింది. హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసంలోకి సాయంత్రం గేట్లు తోసుకుంటూ మనోజ్ ప్రవేశించారు.

### రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై

## అవిశ్వాస తీర్మానం



న్యూఢిల్లీ: రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.



## ఆశావర్కర్లను పరామర్శించిన కేటీఆర్

**పోలీసుల పద్ధతి ఇది కాదు : కేటీఆర్**

హైదరాబాద్: పోలీసులు ఆశావర్కర్ల పట్ల ప్రవర్తించిన తీరు పద్ధతి కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పోలీసుల దాడిలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరామర్శించారు. ఎవరికీ భయపడవద్దని, మీకు మేం అండగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన వారికి ధైర్యం చెప్పారు. అందరి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ ఆశావర్కర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు

తమ వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని డిమాండ్

చేస్తూ ఆశావర్కర్‌లు సోమవారం హైదరాబాద్‌లో ధర్నాకు దిగారన్నారు. ధర్నాలో ఉన్న ఆశావర్కర్లను చెదరగొట్టేందుకు పోలీసులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళలు అన్న గౌరవం లేకుండా మగ పోలీసులు వారిపై దౌర్జన్యం చేశారని, చీరకొంగులు లాగి అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే




**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

వాయిదాకు హైకోర్టు నిరాకరణ

2లో..





2లో..

## పార్లమెంట్ వద్ద విపక్ష ఎంపీల వినూత్న నిరసన..!



2లో..

## ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌పెట్టుకోవద్దు


బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్

## పార్లమెంట్ వద్ద విపక్ష ఎంపీల విన్నూత నిరసన..!



న్యూ ఢిల్లీ,:పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్షాల రగడ కొనసాగుతూనే ఉంది ప్రముఖ పారిశ్రామి కవేత్త అదానీపై అమెరికా లో కేసు నమోదైన నేప థ్యంలో ఆయనపై జేపీసీ విచారణ చేపట్టాలంటూ గత కొన్నిరోజులుగా పార్ల మెంటు లోపల, వెలుపల విపక్ష సభ్యులు ఆందోళ చేస్తున్న విషయం తెలిసిందే.
మంగళవారం సైతం విపక్ష పార్టీల సభ్యులు తమ నిరసనను కొనసాగించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అదానీ చిత్రాలతో పాటు మోదీ అదానీ భాయ్ భాయ్ నినాదాలతో ముద్రించిన బ్యాగులు చేత్తో పట్టుకొని పార్లమెంటు వద్ద కాంగ్రెస్, విపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.ప్రియాంక చేతిలోని ఆ బ్యాగును పరిశీలించి చూడండి ఎంత క్యూట్ గా ఉందో అంటూ రాహుల్ పేర్కొన్నారు. ఆ బ్యాగ్ పై ఒకవైపు మోదీ, మరోవైపు అదానీ బొమ్మ ఉంది. మోదీ అదానీ భాయ్ భాయ్ అని రాసిఉంది.ఇంతలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. సభా కార్యక్రమాల్లో మేం పాల్గొనాలనుకుంటున్నాం. కానీ, ప్రభుత్వం చర్చను కోరుకోవడం లేదని అన్నారు. ఏదో ఒక సాకుతో సభా కార్యక్రమాలను వాయిదా వేస్తున్నారని ప్రియాంక అన్నారు.

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?



**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం వాయిదాకు హైకోర్టు నిరాకరణ



హైదరాబాద్: తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

## ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌పెట్టుకోవద్దు



### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్

హైదరాబాద్ :ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టుకున్నారని మండిపడ్డారు. హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి ప్రజలకు వద్దని అన్నారు. బీద తెలంగాణ తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. తెలంగాణ ఆడబిడ్డలు ధనవంతులు కావద్దా అని ప్రశ్నించారు. ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని చెప్పారు. ఉద్యమ కారులతో పెట్టుకోవద్దని కవిత అన్నారు.

విగ్రహంలో ఏం ప్రత్యేకత..

"ఉద్యమ కాలంలో టీజీ అని ఉంది కాబట్టి రాష్ట్రానికి టీజీ అని పేరు పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ కాలం నుంచి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు మార్చారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ కలిసి ఉద్యమకాలం నాటి విగ్రహాన్ని పెట్టుకున్నారు. రేవంత్‌రెడ్డి పెట్టిన విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉంది. జొన్నలు, మక్కలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పండవా. తెలంగాణలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. బతుకమ్మకు కాంగ్రెస్ హస్తం గుర్తు పెట్టి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు నజరానా ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళలకు విగ్రహాలు పెట్టి పురుషులకు వరాలు ఇస్తున్నారు. బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం ఇతర తెలంగాణ మహిళా మణులకు గుర్తింపు ఏది. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి తెలంగాణ జాతరలు, ఆడబిడ్డల పేర్లు తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ఉద్యమకాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారు.

ప్రభుత్వం ప్రజలను భయపెట్టడం సరికాదు" అని కవిత పేర్కొన్నారు.ఆశా వర్కర్లపై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ కవితఆశా వర్కర్లపై జరిగిన దాడిని ఎమ్మెల్సీ కవిత ఖండించారు. "నిన్న ఆశా వర్కర్ల మీదా రేవంత్ ప్రభుత్వం దాష్టికం చేసింది. 100 రోజుల్లో ఆశా వర్కర్లకు గౌరవ వేతనం రూ.18 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఏడాది అవుతున్న ఆశా వర్కర్లకు గౌరవ వేతనం పెంచలేదు. మా హయాంలో
ఆశా వర్కర్లను కేసీఆర్ ఇంటికీ పిలిపించి భోజనం పెట్టి వారికి గౌరవ వేతనం ఇచ్చి గౌరవించుకున్నాం. నిన్న ఆశా వర్కర్లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

## సంజయ్ మల్హోత్రకు అభినందనలు

హైదరాబాద్: సైబర్ సెక్యూరిటీ అంశం సవాల్‌గా మారుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా తన చివరిరోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంజయ్ మల్హోత్రకు అభినందనలు తెలిపారు. ఆయనకు అపారమైన అనుభవం ఉందని, సీబీడీసీ, యూఎల్ఎక్స్ వంటి ఆర్బీఐ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. సైబర్ హెచ్చరికలను సమర్థవంతంగా



ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యతలను పునరుద్ధరించడం అత్యంత ముఖమైన విషయమన్నారు. గత నాలుగేళ్లుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో గత అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠస్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర బ్యాంకు బృందానికి ఆయన ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పదవీ విరమణ చేయనున్నానని... ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిన మోదీకి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. ఆర్థికమంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేళ్లుగా సమన్వయం బాగుందని పేర్కొన్నారు.

## మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి

హైదరాబాద్: మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్?పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్?పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం



కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్?తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్?లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్?కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్?పోర్ట్?లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు 7 నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన

తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు.

## ఆ నోట్ల కట్టలు ఎక్కడవి...

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అదానీ వివాదంపై విపక్షాలు రచ్చ రచ్చ చేస్తున్న వేళ ఉభయసభలు వరుసగా వాయిదా పడుతున్నాయి. ఇలాంటి తరుణంలో రాజ్యసభలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ కి కేటాయించిన సీటులో భారీగా 500 నోట్ల కట్టలు దొరికాయిశీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో సీటు నెంబర్ 222 వద్ద నోట్ల కట్ట దొరకడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన సీటు కావడంతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ ఆ నోట్ల కట్ట వ్యవహారంపై విచారణకు ఆదేశించినట్టు ప్రకటించగా.. ఆ నోట్ల కట్టకు, తనకు సంబంధం లేదని ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ వివరణ కూడా ఇచ్చారు. ఇప్పుడు తాజాగా వెలుగుచూసిన 'నోట్ల కట్ట' ఉదంతం తర్వాత ఎలాంటి మార్పులు జరుగుతాయోనన్న చర్చ కూడా మొదలైంది.ఇటీవల కాలంలో పార్లమెంట్ లో సభ కార్యకలాపాలు ముగిసిన తర్వాత సీటు నంబర్ 222 నుండి నోట్ల కట్ట కనిపించింది. ఇది రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ప్రకటన. డిసెంబర్ 6, శుక్రవారం, పార్లమెంట్ శీతాకాల సమావేశాల 10వ రోజు. కార్యక్రమాలు ప్రారంభమైన వెంటనే జగ్‌దీప్ ధన్‌ఖర్ చేసిన ఈ ప్రకటనతో పార్లమెంట్‌లో పెద్ద దుమారం చెలరేగింది. గందరగోళం ఎంతగా పెరిగిందంటే ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించాలని రాజ్యసభ ఛైర్మన్ కోరారు.సభా కార్యకలాపాలు డిసెంబర్ 5న ముగియగానే సీటు నంబర్ 222 వద్ద నోట్ల కట్ట కనిపించిందని ఛైర్మన్ తెలిపారు. ఈ సీటును కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. రూ.500 నోట్లు 100 నోట్లు ఉన్నట్లు తెలుస్తోందని రాజ్యసభ ఛైర్మన్ తెలిపారు. కాగా, తాను పార్లమెంటుకు రూ.500కు మించి తీసుకుని రానని సింఘ్వీ చెప్పారు. పార్లమెంట్ సభ్యులు తమ వెంట సభ లోపలికి డబ్బులు తీసుకెళ్లడంపై ఎలాంటి నిషేధం లేదు. అయితే ఆ డబ్బును సభలో ప్రదర్శించడంపై మాత్రం ఆంక్షలు, నిబంధనలు అమలవుతున్నాయి. ఇందుకు 2008లో జరిగిన "ఓటుకు నోటు" వివాదమే కారణం. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఐఖం) ప్రభుత్వం అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకుంది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఐ(ఎం) ఈ కూటమికి మద్దతును ఉపసంహరించుకుంది.

# రూట్ మారిన పొలిటిక్స్

డిటిజల్ యుగంలో ఆన్ లైన్ మోడ్ సౌలభ్యంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాజకీయాలు సైతం ఆన్ లైన్ అంటే సోషల్ మీడియా బాట పడుతున్నాయి. ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టేందుకు రాజకీయ పార్టీల సోషల్ మీడియాను ఒక అస్త్రంలా వాడుతున్నాయి.ఒకప్పుడు రాజకీయాలంటే మైకుల మందు గంటల కొద్దీ వాదనలు, టీవీ డిబెట్లు. ఇప్పుడు పాలిటిక్స్ మోడ్ మార్చాయి. డిజిటల్ యుగంలో పాలిటిక్స్ సోషల్ మీడియా మార్గాన్ని ఎంచుకున్నాయి. సాంకేతికత అభివృద్ధితో సార్ట్ ఫోన్ నేటి ప్రపంచాన్ని రూల్ చేస్తుంది. ఏది కావాలన్న క్షణాల్లో మన ముందుకు తెస్తుంది. సార్ట్ ఫోన్ల వాడకం పెరగడం, సోషల్ మీడియా విస్తరణతో పాలిటిక్స్ రూటు మార్చాయి. సోషల్ మీడియా రాజకీయాలకు తెరలేపాయి. ఇందుకు ప్రత్యేకంగా సోషల్ మీడియా కార్యకర్తలను సిద్ధం చేసుకుంటున్నాయి. తమ మద్దతుదారులతో సోషల్ మీడియా బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా క్షణాల్లో ప్రజలకు తెలిసేలా చేస్తున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, జనసేన...ఇప్పటికే సోషల్ మీడియాలో బలంగా ఉన్నాయి. విషయం ఏదైనా క్షణాల్లో వైరల్ చేయగల ప్రత్యేకగా ఈ పార్టీలకు, వీరి మద్దతుదారులకు ఉంది. గ్రామాల నుంచి దేశ రాజధాని వరకు పార్టీ పరంగా జరిగే కార్యక్రమాల నుంచి అధికార పార్టీలను ఇరకాటంలో నెట్టే సమాచారం వరకు క్షణాల్లో వైరల్ చేస్తుంటాయి. తాము ఎంచుకున్న అంశాన్ని దేశవ్యాప్తంగా ట్రేడింగ్ లోకి తీసుకువస్తుంటాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఇటీవల జరిగిన తెలుగు రాష్ట్రాల ఎన్నికలు, ఆ తర్వాత పరిస్థితులు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందనే చెప్పాలి. విషయం ఏదైనా తమకు అనుకూలంగా మార్చుకుని క్షణాల్లో పోస్టులను వైరల్ చేస్తూ... ప్రజలను మభ్యపెట్టడంలో సోషల్ మీడియాకు ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సోషల్ మీడియా పాలిటిక్స్ జోరుగా సాగించాయి. అయితే ఈ విషయంలో కాస్త వెనుక బడిన బీఆర్ఎస్... ఎన్నికల్లో పరాజయాన్ని చూసింది. కాంగ్రెస్ హామీలు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకతను సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికి చేర్చి హస్తం పార్టీ విజయం సాధించింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఇదే ఫార్ములాను వాడుతోంది. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుంచి అదే సోషల్ మీడియాతో.... కాంగ్రెస్ ను ముప్పుతిప్పలు పెడుతోంది బీఆర్ఎస్. చిన్నపాటి నిరసన నుంచి అరెస్టులు, ఆందోళన, అధికార కాంగ్రెస్ చర్యలు, ప్రభుత్వ నిర్ణయాలు ఇలా ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా పాలిటిక్స్ చేస్తుంది.ఇక ఏపీలో టీడీపీ, వైసీపీ, జనసేనకు స్ట్రాంగ్ సోషల్ మీడియా వింగ్స్ ఉండడంతో...వీటి మధ్య ఏ విషయమైన హోరాహోరీగా ఉంటుంది. ఏ విషయానైనా రాజకీయంగా ముడిపెడుతూ...లబ్దిపొందేందుకు రాజకీయ పార్టీలు సోషల్

# విగ్రహ మార్పు...

## ఎవరికి మైలేజ్... ఎవరికి డ్యామేజ్



హైదరాబాద్:విగ్రహాలు స్ఫూర్తిదాయకాలు.. చరిత్రపుటలపై చేసిన చెరుగని సంతకాలు.. భావజాలానికి ప్రతీకలు.. భావోద్వేగాలకు వేదికలు. అయితే ఈ భావజాల జాతరలో తెలంగాణ తల్లి విగ్రహ రూపం రాజకీయ రగడను రాజేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరిక పోకడలు ఉన్నాయని కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ తల్లికి కొత్త రూపం ఇచ్చింది. దీంతో విగ్రహం చుట్టూ వివాదం మొదలైంది.దేవత వేరు, తల్లి వేరు అంటూ కాంగ్రెసె సర్కార్ బలంగా వినిపిస్తోంది. తల్లి ప్రతిరూపంగా ఉండాలనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాదాసీద రూపం ఇచ్చామని సీఎం అసెంబ్లీ సాక్షిగా స్పష్టం చేశారు. తల్లి వజ్ర వైడుర్యాలతో భుజకీర్తులు, కిరీటాలతో ఉండాలా అని సీఎం ప్రశ్నించారు. ఒక వ్యక్తి, ఒక పార్టీ ఆలోచనే తెలంగాణ ఆలోచనగా కొందరు చెప్తున్నారని అన్నారు.ఈ విగ్రహ రూపంపై బీఆర్ఎస్, బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. విగ్రహంలో బతుకమ్మను విస్మరించి.. తెలంగాణ సంస్కృతినే అవమానించారని ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. పైగా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తును ప్రతిబింబించేలా విగ్రహాన్ని రూపొందించారు తప్పా.. తెలంగాణ తల్లి విగ్రహం కానే కాదని అంటున్నాయి. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తల్లి విగ్రహమే అని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.మన దేశంలో విగ్రహ రాజకీయాలు కొత్తేమి కాదు. కుల, మత, ప్రాంతీయ, సాంఘీక , రాజకీయ ధృక్పదానికి ఎన్నో విగ్రహాలు ప్రతీకలుగా నిలిచాయి. రాజకీయ పార్టీలు ఓట్ల కోసం విగ్రహాలను వాడుకున్న సందర్భాలు కోకొల్లలు. విగ్రహ ఏర్పాటు నుంచి విధ్వంసాల వరకు ఎన్నో ఘటనలు సాక్ష్యాలుగా నిలిచాయి.మొదట స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు వారి త్యాగాలకు గుర్తుగా ఏర్పాటు చేసుకున్నాం. తర్వాత రాజకీయ నేతల విగ్రహాలు రోడ్లపై కొలువుతీరాయి. ఇలా దేశంలో పెద్ద ఎత్తున విగ్రహ రాజకీయాలు మొదలయ్యాయి. ఈ విగ్రహాల ద్వారా తమ పార్టీ భావజాలాన్ని తీసుకువెళ్లడమే ప్రధాన ఉద్దేశం. చివరకు ఇవన్నీ ఓట్ బ్యాంకు రాజకీయాల కోసమే అని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు.తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుగు తల్లికి పోటీగా ఉద్యమకారులు తెలంగాణ తల్లి భావన తీసుకువచ్చారు. కేసీఆర్ సహా ఉద్యమ నేతలు తెలంగాణ

తల్లి విగ్రహ భావజాలాన్ని తెలుగు తల్లికి పోటీగా తీసుకువచ్చి తెలంగాణ వ్యాప్తంగా ఈ విగ్రహాల ప్రతిష్టాపన చేశారు. ప్రతీ ఉద్యమ కార్యక్రమానికి ముందు తెలంగాణ తల్లికి అంజలి ఘటించడం, జయ జయహే తెలంగాణ పాట ఆలపించడం ఉద్యమంలో భాగమైంది. ఇలా తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది.పదేళ్ల పాలన తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహంలోను, ప్రభుత్వ అధికారిక చిహ్నంలో మార్పులు తేవాలని నిర్ణయించారు. అందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహంలో కొన్ని మార్పులు చేశారు. దీన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఉద్యమంలో ప్రాచుర్యం పొందిన తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా చేయి గుర్తుతో ఉన్న విగ్రహంగా మార్చారంటూ విమర్శలు చేస్తోంది. అయితే తిరిగి తాము అధికారంలోకి వస్తే మళ్లీ పాత తల్లి విగ్రహాన్నే ప్రతిష్టిస్తామని చెబుతోంది.మొత్తంగా తెలంగాణలో విగ్రహ రాజకీయం ముదిరి రెండు పార్టీల మధ్య మరింత చిచ్చు రాజేస్తోంది. మరి ఈ విగ్రహ వివాదంతో ఏ పార్టీకి ఎంత లబ్ధి చేకూరుతుందన్నదానికి భవిష్యత్తే సమాధానం చెప్పాలి.

# ఖమ్మం జిల్లా సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ ఎంపీల వినతి



ఖమ్మం:ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కర్నాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత



బెంగళూరు:కర్నాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ ఇకలేరు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఎస్ఎం కృష్ణ ఈ రోజు తెల్లవారుజామున బెంగళూరులో మృతి చెందారు. అయన 1999 నుంచి 2004 వరకు కర్ణాటక ముఖ్యమంత్రిగా పని చేసారు. 2004 నుంచి 2008 వరకు మహారాష్ట్ర గవర్నర్గా.. 2009 నుంచి 2012 వరకు విదేశాంగ మంత్రిగా పని చేసారు.

## మావోయిస్టుల బంద్ తో హై అలర్ట్



**ములుగు:**మావోయిస్టులు సోమవారం రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ములుగు జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏటూరునాగారం ఏజెన్సీలో పోలీసులు ఆదివాసీ గూడాలు, అడవుల్లో కూంబింగ్ ముమ్మరం చేశారు. పోలీసులు పలు వాహనాలు, లాడ్జీల్లో తనిఖీలు చేపట్టారు. ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు లాడ్జీల్లో ఉన్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెంచారు.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ తో టియు అవగాహన ఒప్పందం.

**పాల్గొన్న వైస్ ఛాన్సర్ ఆచార్య ఈ. యాదగిరిరావు.**

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రాజెక్టలను సులభతరం చేయడం కోసం డాక్టర్ మామిడాల ప్రవీణ్ కృషి.**




**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, డిసెంబర్ 10:**

విద్య, నైపుణ్యం, జీవనోపాధి, ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మద్దతు నిచ్చేందుకు లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ అయిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ తో తెలంగాణ విశ్వవిద్యాలయం మంగళవారం అవగాహన ఒప్పందం చేసుకుంది. పెద్ద-స్థాయి కమ్యూనిటీ-ఆధారిత ప్రాజెక్టలను రూపొందించడానికి, అమలు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని వైస్ ఛాన్సర్ ఆచార్య ఈ యాదగిరిరావు పేర్కొన్నారు. ఈ ఒప్పందం వల్ల విశ్వవిద్యాలయంలో యువతకు అవసరమైన పని-సంబంధిత సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించి ఉపాధి మెరుగుదల కార్యక్రమాలు అమలవుతాయి అన్నారు.

ఈ ఒప్పందంతో వివిధ రాష్ట్రాలలో జాబ్ రెడీనెస్ ట్రైనింగ్ (సాఫ్ట్ స్కిల్స్) యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ తో టియు అవగాహన ఒప్పందం. టెక్నికల్ ట్రైనింగ్స్ యువతకు చేరువవుతాయన్నారు. ప్రధానంగా ఈ అవగాహన ఒప్పందం తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని అర్హులైన మహిళలందరికీ మూడు నెలలు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ ఇస్తుందన్నారు.ఈ శిక్షణలో అప్‌స్కిల్లింగ్ - (డేటా అనలిటిక్స్, డేటా మేనేజ్‌మెంట్, డేటా విజువలైజేషన్, మెషిన్ లెర్నింగ్ ,

నేచురల్ లాంగ్వేజ్ (ప్రాసెసింగ్) ఉద్యోగ సంసిద్ధత శిక్షణ(రెజ్యూమ్ ప్రిపరేషన్ ,సమీక్ష, మాక్ ఇంటర్వ్యూలు, ఎక్స్‌పోజర్ సందర్శనలు/ సెషన్‌లు, ప్లేస్‌మెంట్ సహాయం మొదలైనవి ఉంటాయ న్నారు. యునైటెడ్ వే హైదరాబాద్ ద్వారా క్యాంపస్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రాజెక్టలను సులభతరం చేయడం కోసం డాక్టర్ మామిడాల ప్రవీణ్ చేస్తున్న కృషిని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి, యు డబ్ల్యు హెచ్ టీమ్ సభ్యులు శ్రీ మేరుగుభరత్, సీనియర్ అసోసియేట్ మాదిరెడ్డి సౌమ్యలు ఎంఒయు మార్పిడి పత్రాలపై సంతకం చేశారు.ఈ అవగాహన ఒప్పందం కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆరతి, డాక్టర్ ప్రవీణ్ మామిడాల,డాక్టర్ భ్రమరాంబికా, డాక్టర్ నందిని, డాక్టర్ నీలిమ పాల్గొన్నారు.

# రాములమ్మకు కలిసి రాని కాలం

హైదరాబాద్,:ప్రతిఘటన.. కర్తవ్యం.. రాములమ్మ.. ఇలా ఎన్నో హిట్ మూవీల్లో నటించి మాస్ ఇమేజ్ తెచ్చుకున్న విజయశాంతి.. ఈ మధ్య ఎక్కడా కనిపించడం లేదు. సరిలేరూ నీకేవ్వరూ చిత్రంతో సినిమాల్లో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టినా.. ఆ తర్వాత మాయమైపోయారు. సినిమాల్లో సక్సెస్ ఫుల్ గా రాణించినా.. పొలిటికల్‌గా మాత్రం



ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఎదుర్కొంటున్నారు కూడా..!సినిమా రంగంలో మంచి హవా కొనసాగుతున్న రోజుల్లోనే పొలిటికల్ అరంగ్రేట్ చేసి, భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ జాతీయ నేత ఎల్.కే.అద్వానీకి దగ్గరగా పనిచేశారు. అద్వానీ రథయాత్రల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా బీజేపీకి గుడ్ బై చెప్పారు. తల్లి తెలంగాణ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్రం కోసవ పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీని అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. కేసీఆర్ స్వయంగా విజయశాంతిని పదో చెల్లిగా అభివర్ణించారు.అప్పటి టీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభ సభ్యురాలుగా విజయం సాధించారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో పెట్టిన సందర్భంలో ఆమె బీఆర్ఎస్ నుంచి లోక్‌సభలో ఉన్న ఏకైక ఎంపీ. ఆ తర్వాత కేసీఆర్.. ఆమెను పార్టీ నుంచి పక్కన పెట్టారు. వెంటనే విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ పొలిటికల్ గా మళ్లీ టర్న్ తీసుకున్నారు. 2019 ఎన్నికలు ముగిసిన వెంటనే.. మళ్లీ బీజేపీ గూటికి చేరుకున్నారు విజయశాంతి. మునుగోడు ఉప ఎన్నిక ముందు వరకు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన వెంటనే? ఆమె మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.హస్తం పార్టీలో చేరిన తర్వాత ఆమెకు పెద్దగా ప్రయారిటీ మాత్రం దక్కలేదు. పార్టీ నేతలు ఆమెను ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొత్తలో సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో ట్వీట్లు చేస్తూ.. నేనున్నాను అని గుర్తు చేస్తూ ఉండేది. ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరూ ఆమెను పట్టించుకోవడం లేదట.

# స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం

**కేసీఆర్ పోరాటాన్ని రూపుమాపేలా సీఎం రేవంత్ ప్రయత్నాలు**

**రానున్న రోజుల్లో రేవంత్‌కు గుణపాఠం తప్పదు : కవిత**

హైదరాబాద్: స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు.



రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు.

విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.








## అలాంటి ప్రేమ మరొకటి లేదు
# వైరల్‌గా సమంత పోస్ట్

స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్ట్‌లు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.

# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!

'గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

# ట్రిపుల్‌ఆర్‌పై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైన‌మెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి నేటికి 6 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. చిత్రయూనిట్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించింది. ప్రపంచం మొత్తం ఈ సినిమా కీర్తిని చూసింది. ఇప్పుడు లోతులను చూస్తారు అంటూ పేరిటా డాక్యుమెంటరీ చిత్రంను అనౌన్స్ చేసింది.







# ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రిలీజ్

యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.



# పుష్ప-3లో విజయ్ దేవరకొండ హీరో..?

సోషల్ మీడియా వచ్చాక జనాల్లో క్రియేటివిటీ పెరిగిపోయింది. వార్తలు వండటంలో ఒక్కొక్కరూ ఆరితేరిపోతున్నారనే చెప్పాలి. వాటిల్లో ఎక్కువ శాతం గాలివార్తలే ఉండటం చేత, నిజాలు చెప్పినా నమ్మే పరిస్థితి ప్రస్తుతం సమాజంలో లేదు. రీసెంట్‌గా ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. 'పుష్ప 2' హిట్ అవ్వడంతో 'పుష్ప3' ప్రస్తుతం చర్చనీయాంశమైంది. 'పుష్ప2' ఎండింగ్‌లో 'పుష్ప 3-ర్యాంపేజ్' అంటూ మూడో పార్ట్‌ని దర్శకుడు సుకుమార్ ప్రకటించేశారు. దాంతో ఇప్పుడు 'పుష్ప 3' గురించి ఆసక్తికరమైన ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో హల్‌చల్ చేస్తున్నది. 'పుష్ప 3' విజయ్ దేవరకొండ కథానాయకుడిగా ఉంటుందనేది ఈ వార్త సారాంశం. బాంబ్ బ్లాంస్టింగ్‌లో శ్రీవల్లి మినహా పుష్పరాజ్ అండ్ ఫ్యామిలీ చనిపోతారట. శ్రీవల్లికి విజయ్ దేవరకొండ పుడతాడట. మూడో పార్టంతా దేవరకొండ చుట్టూనే తిరుగుతుందట. ఇందులో నిజం ఎంతుందో తెలీదుకానీ.. వార్త మాత్రం బలంగానే వినిపిస్తున్నది. వినడానికి కూడా గమ్మత్తుగా ఉంది. మరి ఇందులో నిజం ఆ సుకుమార్‌కే తెలియాలి.



# తగ్గిన పుష్ప-2 టికెట్ ధరలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'పుష్ప2: ది రూల్'. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ సునామీ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం 3 రోజుల్లో ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా టికెట్ రేట్లకు సంబంధించి మూవీ ప్రేక్షకుల నుంచి నెగిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. బెనిఫిట్ షో టికెట్‌నే రూ.1250గా పెట్టిన చిత్రబృందం విడుదలైన తర్వాత టికెట్ రేట్లను సింగిల్ స్క్రీన్‌లో రూ.350గా.. మల్టీప్లెక్స్‌లో రూ.550గా పెట్టింది. దీంతో సాధారణ ప్రేక్షకులు ఈ సినిమాకు చాలా దూరమయ్యారు. ముఖ్యంగా ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సినిమాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో రూ.1380 అవ్వనుండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.2120లు కానుంది. దీంతో టికెట్ ధరలు మూవీపై చాలా ఎఫెక్ట్ పడ్డాయి. సోషల్ మీడియాలో అయితే టికెట్ ధరలపై సెటైర్లు , ట్రోలింగ్ ఓ రేంజ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో పుష్ప నిర్మాతలు దిగొచ్చారు. సోమవారం నుంచి ఈ సినిమా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇక తగ్గిన ధరల బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.200 ఉండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.350గా ఉంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. ఇప్పటి వరకు టికెట్ ధరలు చూసి భయపడ్డ ప్రేక్షకులు ఇకపై థియేటర్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.